క్లుప్తంగా

బజాజ్ ఎలక్ట్రికల్ బైక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



స్కూటీ నడుపుతున్న ఎమ్మెల్యే రాగమయి, దయానంద్

సత్తుపల్లి/సత్తుపల్లిటౌన్: సత్తుపల్లిలోని కమల్ బజాజ్ షోరూంలో నూతన మోడల్ బజాజ్ ఎలక్ట్రికల్–209 స్కూటీని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శుక్రవారం మార్కెట్‌లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు స్కూటీలు డ్రైవింగ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎం.డీ.కమల్‌పాషా, రహ్మత్‌పాషా, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్‌బాబు పాల్గొన్నారు. కాగా, ఐసీడీఎస్ వరంగల్ ఆర్‌జేడీ ఝాన్సీలక్ష్మిబాయి శుక్రవారం ఎమ్మెల్యే రాగమయిని మర్యాదపూర్వకంగా కలిశారు. అతర్వాత ఆమె ప్రాజెక్టు కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. సీడీపీఓ కనకదుర్గ, సూపర్‌వైజర్లు సుజాత, గంగాజలం, వసంత, రమాదేవి, రజిని, కమల, భవాని పాల్గొన్నారు.

పాస్టర్లపై దాడి సరికాదు..



మాట్లాడుతున్న ఎస్‌సీ జాతీయ నాయకులు శ్యామ్యూల్ జాషువాగడ్డం

సత్తుపల్లిరూరల్: హైద్రాబాద్‌లో గురువారం రాత్రి చర్చిపై దుండగులు దాడి చేసి పాస్టర్ ప్రసాద్‌ను తీవ్రంగా గాయపర్చడాన్ని ఖండిస్తున్నామని ఎస్‌సీ జాతీయ నాయకుడు శ్యామ్యూల్ జాషువాగడ్డం అన్నారు. శుక్రవారం స్థానిక క్రీస్తు సంఘం ప్రార్థనా మందిరంలో నిర్వహించిన సమావేశంలో నిరసన వ్యక్తం చేశారు. 19వ తేదీన పట్టణంలో మౌన ప్రదర్శన నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు అలవాల కరుణాకర్, పింగళి సామేలు, దేవసహాయం, సత్యానందం, వరప్రసాద్, యాకోబు, జాన్‌మార్క్, శ్యామ్‌సన్సన్, రవికిరణ్ పాల్గొన్నారు.

రోడ్డుకు స్థల పరిశీలన

బోనకల్: మండలంలోని లక్ష్మీపురం రెవెన్యూ పరిధిలో ఏర్పాటు చేయనున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, ఇంటర్నేషనల్ స్కూల్‌కు వెళ్లటకు ప్రధాన రహదారులకై ఆర్‌అండ్‌బీ, రెవెన్యూ అధికారులు శుక్రవారం స్థలాన్ని పరిశీలించారు. ఆర్‌అండ్‌బీ డీఈ కోటేశ్వరరావు, పీఆర్‌ఏఈ నవీన్, తహసీల్దార్ పున్నం చందర్, ఆర్‌ఐ లక్ష్మణ్ నాయక్‌లు రోడ్డు కనెక్టవిటీలకు సంబంధించిన స్థలాన్ని పరిశీలన చేశారు.


సమష్టి కృషితోనే గ్రామాభివృద్ధి

కల్లూరురూరల్: ప్రజల సహకారం.. నాయకుల సమష్టి కృషితో పేరువంచ గ్రామ పంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కీసన మోహన్‌రెడ్డి, కీసన నిర్మల, పరిమి భరత్, సొసైటీ డైరెక్టర్ జోనబోయిన గోపాలరావులు స్పష్టం చేశారు. పేరువంచలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మీనారాయణ, నాగేశ్వరరావు, అశోక్, మురళీకృష్ణ, పుల్లయ్య, కిరణ్, బన్నీ పాల్గొన్నారు.

వైద్యశిబిరం విజయవంతం

ఎర్రుపాలెం: మండలంలోని వెంకటాపురంలో శుక్రవారం బనిగండ్లపాడు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో దంత వైద్యులు శశిపూర్ణ 78 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ కాంతమ్మ, హెల్త్ అసిస్టెంట్ శాయిరెడ్డి, ఎంఎల్‌హెచ్‌పీ కుమారి, సెక్రటరీ మాధవ్, మాజీ సొసైటీ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, ఆశా కార్యకర్తలు వరలక్ష్మి, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఫ్రైడే.. డ్రైడే



నిల్వ నీటిని తొలగిస్తున్న జీపీ సిబ్బంది

కల్లూరురూరల్: మండలంలోని గ్రామ పంచాయతీలలో శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని డ్రెయినేజీల్లో మురికినీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకున్నారు. గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి పరిసరాల పరిశుభ్రత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. మండల స్థాయిలో ఎంపీడీఓ చంద్రశేఖర్, ఎంపీఓ సురేష్‌బాబు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, వైద్య, ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

భౌ.. భౌ మంటోంది



- వీధి కుక్కలతో ప్రజలు బెంబేలు
- గ్రామాల్లో స్వైర విహారం
- పట్టించుకోని పంచాయతీ అధికారులు
- నెలకు వందకిపైగా నమోదవుతున్న కేసులు



ముదిగొండలో సంచరిస్తున్న కుక్కలు



ముదిగొండలో కుక్కకాటుకు గురైన చిన్నారి(ఫైల్)



అమ్మపేటలో.. గాయపడ్డ ఆరేళ్ల బాలుడు(ఫైల్)

ముదిగొండ: మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలను కుక్కలు హడలెత్తిస్తున్నాయి. మంచిదో, పిచ్చిదో ఏ కుక్కయినా సరై పేరు వింటేనే బెంబేలెత్తి పోతున్నారు. ఏగ్రామంలో చూసిన వీదుల వెంబడి కుక్కల స్వైర విహారం చేస్తున్నాయి. వాటి మధ్య కలహాల సందర్భంగా అటుగా వెళ్లాలంటే ప్రజలు జంకుతున్నారు. దురదృష్టవశాత్తు కుక్క కరిస్తే ప్రాణాలు హరీ అనుకుంటూ ప్రతి ఒక్కరూ ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని భయభ్రాంతులకు గురౌతున్నారు. కుక్క కాటుకు వైద్యం చేయించుకున్నా ప్రాణాలు దక్కుతాయనే నమ్మకం ప్రజల్లో సన్నగిల్లుతోంది.

పట్టించుకోని అధికారులు..

ఇటీవల మండలంలోని అమ్మపేట, వల్లాపురం, కమలాపురం, వనంవారికిష్టాపురం, న్యూలక్ష్మీపురం, ముదిగొండ, కట్టకూరులో పిచ్చికుక్క స్వైర విహారం చేసి విచక్షణా రహితంగా కొందరిని తీవ్రంగా గాయపరిచింది. మరో ఇద్దరు బతికి బయట పడ్డారు. గ్రామాల్లో కుక్కల వలన తీవ్ర బయాందోళనకు గురిచేస్తుంటే గ్రామ పంచాయతీల అధికారులు గాని.. సంబందిత అధికారులు గాని అసలు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. కుక్కల నిర్మూలన పట్ల పంచాయతీల అధికారులు పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శలొస్తున్నాయి. కాగా ప్రత్యామ్నాయంగా కుక్కలకు యాంటి రాబీస్ వ్యాక్సిన్ అయినా పూర్తి స్థాయిలో వేయించడం లేదని ప్రజలు వాపోతున్నారు.

మండలంలోని కేసుల వివరాలిలా..

మండలంలోని కేవలం ఒక నెలలో 90నుంచి 110 మందిని కుక్క, కోతుల దాడులలో గాయాలు పాలైన వ్యక్తులు, గ్రామాలు వరుసగా... ముదిగొండలో 34మందిని, వెంకటాపురంలో ఐదుగురిని, పమ్మిలో ఇద్దరు, చిరుమర్రిలో నలుగురు, మేడేపల్లి, అమ్మపేటల్లో యడవల్లిలక్ష్మీపురంలో, సువర్ణాపురం, బాణాపురం, పెద్దమండవలో ఒక్కొక్కరు, గంధసిరిలో నలుగురు, రాఘవాపురంలో ముగ్గురిని, మేడేపల్లిలో ఇద్దరిని, గోకినేపల్లిలో ముగ్గురిని, వల్లబిలో ఇద్దరిని కుక్కలు వెంటాడి చిన్నారులను, ప్రజలను గాయపరిచాయి.

బెంబేలెత్తుతున్న గ్రామస్తులు..

గ్రామాల్లో వీదులవెంట కుక్కల స్వైర విహారం చేస్తుంటే పిల్లలు, మహిళలు, వృద్దులు బిక్కు, బిక్కు మంటూ అటువైపు వెళ్లడానికి వెనుకాడుతున్నారు. పిల్లలు బయటకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చేంత వరకు తల్లిదండ్రులు బెంబేలెత్తుతున్నారు. రాత్రి సమయంలో మరీ భయంగా ఉంటుందని వాపోతున్నారు. ప్రధాన రహదారుల వెంట చికెన్ సెంటర్ల ముందు కుక్కలు విపరీతంగా ఉంటున్నాయి. వాహనదారులను వెంబడిస్తున్నాయి. దీంతో వారు కంగారు పడి బైక్ పై నుంచి పల్టీ కొడుతున్నారు. కాళ్లు, చేతులు విరకొట్టుకుంటున్నారు. ముదిగొండ, వల్లబి పీహెచ్‌సీలలో నెలలో కుక్క కాటుకు గురైన వారు దాదాపు 90 నుంచి 110 పైగా కేసులు నమోదౌతున్నాయి. ఇంత జరుగుతున్నా పంచాయతీవారు, ఇతర అధికారులు వీధుల్లోని కుక్కలకు యాంటి రేబీస్ టీకాలు వేయించాలని ప్రజలు కోరుతున్నారు.

టీకాలు వేస్తున్నాం..



వారానికి నాలుగైదు కుక్కలు కరుస్తునాయి. అలాంటి వారికి వెంటనే వైద్యమందించి, టీకాలు వేస్తున్నాం. కుక్కలకు కూడా టీకాలు వేసే మార్గం పంచాయతీ అధికారులు, సిబ్బంది చూడాలి. కోతుల కేసులు కూడా ఉన్నాయి. కుక్కల, కోతులు కరిసిన వారికి టీకాలు వేసి పంపిస్తున్నాం.

– ధర్మేందర్, పీహెచ్‌సీ వైద్యాధికారి, వల్లబి

వీధుల్లో కుక్కలు సంచరిస్తున్నాయి..



మా ఒక్క వీధిలోనే పదికిపైగా కుక్కలు గుంపులు, గుంపులుగా తిరుతున్నాయి. మాకు చిన్నపిల్లలున్నారు. కుక్కలతో భయమేస్తుంది. వాటికి రాబీస్ సొకకుండా టీకాలు వేయించాలి. ఎటువంటి ప్రమాదాల జరగకముందే కుక్కల బెడదకు నివారణ చర్యలు తీసుకోవాలి.

– గొట్టిముక్కల నాగరాజు, ముదిగొండ

సూచనలు చేస్తున్నాం..



ప్రతి గ్రామ పంచాయతీల్లో కుక్కల బెడద ఉన్న చోట వాటిని పట్టి అడవుల్లో వదిలేందుకు చర్యలు తీసుకోవాలని సూచనలు చేస్తున్నాం. ప్రతి పంచాయతీలో గ్రామసభల్లో ఇకనుంచి వీధి కుక్కలకు టీకాలు వేయించే మార్గం చేస్తాం. కుక్కలు లేకుండా చూడడానికి చర్యలు తీసుకుంటాం.

– వాల్మీకి కిషోర్, ఎంపీఓ, ముదిగొండ

రైతులకు రుణపడి ఉంటా..

- సీఎం సభ చరిత్రలో నిలిచిపోతుంది
- ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

వైరా: సీతారామ ప్రాజెక్ట్ నిర్మాణంలో భూములిచ్చిన ఏన్కూరు రైతులకు రుణపడి ఉంటానని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు సీతారామ ప్రాజెక్ట్ పంపులు స్విచాన్ చేయడానికి, రైతు రూ.2 లక్షల రుణమాఫీ చేసేందుకు వైరా వచ్చిన సందర్భంగా నిర్వహించిన సభ రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని, సభ విజయవంతానికి కృషి చేసిన ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులకు, అధికారులకు, రైతులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి సీఎం, డిప్యూటీ సీఎంలకు వినతిపత్రాలు అందజేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, మార్కెఫెడ్ మాజీ వైస్ చైర్మన్ రాజశేఖర్, రంగారావు, నాయకులు వెంకటనర్సిరెడ్డి, సీతారాములు, రామారావు, రాజశేఖర్, అశోక్, రత్నం, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కేసులు తొలగించాలి



సమావేశంలో బాధిత రైతులు

ముదిగొండ: తమపై పెట్టిన అక్రమ కేసులు తొలగించాలని ముత్తారం గ్రామానికి చెందిన సంబందిత బాధితులు నారపొంగు జాని, నారపొంగు కిరణ్, ఎల్ సుందర్‌రావు, అడపా నాగేంద్రబాబులు కోరారు. ముదిగొండలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అక్రమ కేసులు పెట్టిన ఎస్సైపై చర్యలు తీసుకోవాలని, తమకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ విషయంపై ఎస్సై నరేష్‌ను వివరణ కోరగా.. ఎవరిపై అక్రమ కేసులు పెట్టలేదని.. సాగుభూమిని అక్రమంగా దున్నినందుకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆర్థిక సాయం

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని బ్రహ్మణ పల్లికి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థిని అఖిలకు కళాశాల ఫీజు నిమిత్తం వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రూ.20 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ డిస్ట్రిక్ పాస్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, రాంబాబు, శ్యాంబాబు, ప్రభాకర్, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, రాము, సురేష్ తదితరులున్నారు.

ఘనంగా కరస్పాండెంట్ డే

వైరారూరల్: మండలంలోని స్టేజీపినపాక గ్రామ సమీపంలోని డాన్ బాస్కో పాఠశాలలో శుక్రవారం డాన్ బాస్కో జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కరస్పాండెంట్ డే ఘనంగా నిర్వహించారు. ఆనంతరం డాన్ బాస్కో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఫాదర్ జోసఫ్ మాట్లాడారు. అనంతరం ప్రిన్సిపాల్ ఫాదర్ ప్రదీప్‌రెడ్డిని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఫాదర్లు రాజేష్, రవి, సిస్టర్ కిరణ్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు



ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్న దృశ్యం

మధిర: మధిర పట్టణంలోని శ్రీనిధి డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీనిధి విద్యాసంస్థల చైర్మన్ అనీల్ కుమార్ నెహ్రూ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎస్‌జేకేఎమ్ విద్యాసంస్థల డైరెక్టర్ దండెం సత్యనారాయణరెడ్డి పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివితే యువత ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునని తెలిపారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ రమేష్, వైస్ ప్రిన్సిపల్ బుచ్చిబాబు, ఏఓ సాంబ తదితరులు పాల్గొన్నారు.

అప్పాయిగూడెం రైల్వే గేటు మూసివేత

కారేపల్లి: కారేపల్లి – ఇల్లెందు రైల్వే లైన్‌లో అప్పాయిగూడెం, సూర్యతండా గ్రామాల మధ్య ఉన్న రైల్వే గేటు మరమ్మతుల కారణంగా ఈ నెల 20 వరకు రైల్వే గేటును మూసివేస్తున్నట్లు రైల్వే అధికారులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని వాహనదారులు గమనించి అధికారులకు సహకరించాలని కోరారు.

ఆలయంలో పాము కలకలం

మధిర: మధిర పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో ఉన్న సాయిబాబా ఆలయ మండపంలో గురువారం రాత్రి విష సర్పం భక్తులను ఆందోళనకు గురిచేసింది. గురువారం కావడంతో పాటు శ్రావణమాసం పూజల సందర్భంగా భక్తులు ఆలయంలో పూజలు చేస్తున్నారు. సాయిబాబా విగ్రహం వెనుక ఉన్న పామును పలువురు భక్తులు గమనించి స్నేక్ క్యాచర్, ఆర్కే ఫౌండేషన్ నిర్వాహకుడు దోర్నాల రామకృష్ణకు సమాచారం అందించగా.. ఆయన విషసర్పమైన చెట్టిరిక పామును బంధించి సుదూర ప్రాంతంలోని ఖాళీ స్థలంలో వదిలేశాడు. సకాలంలో గమనించకపోతే పెను ప్రమాదం జరిగి ఉండేదని భక్తులు ఒకింత ఆందోళనకు గురయ్యారు.

ప్రతిభ చూపిన విద్యార్థికి నగదు బహుమతి

సత్తుపల్లిటౌన్: పదవ తరగతిలో ఎన్టీఆర్‌నగర్ పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి గార్గెకి ప్రభుత్వ పాఠశాలల విభాగంలో పది ఫలితాలలో టౌన్ సెకండ్ స్థానం సాధించిన సందర్భంగా శుక్రవారం సత్తుపల్లి కిస్లే ఫ్యాక్టరీ యాజమాన్యం రూ.7,500 నగదు బహుమతి అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వీర్ల సరోజిని, కంపెనీ ప్రతినిధులు కృష్ణారెడ్డి, అత్యుతరామారావు, మాదిరాజు పుల్లారావు, మార్కెండేయులు, దాసు పాల్గొన్నారు.

శివసేనారెడ్డికి వినతి

బోనకల్: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించబోయే 2024 క్రీడా జాబితాలో బాల్‌బ్యాడ్మింటన్ క్రీడను చేర్చాలని సీనియర్ బాల్‌బ్యాడ్మింటన్ క్రీడాకారుడు షేక్.అజ్గర్ తెలంగాణ రాష్ట్ర క్రీడా అధారిటీ చైర్మన్ శివసేనారెడ్డిని హైద్రాబాద్‌లో శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో క్రీడలకు మంచి ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. గ్రామీణ క్రీడలను ఆదరించినప్పుడే క్రీడాకారులు తయారవుతారని ఆయన తెలిపారు.

వైభవంగా వరలక్ష్మీవ్రతం



ముత్యాలమ్మ అభిషేకానికి లక్ష చామంతి పూలను తీసుకెళ్తున్న భక్తులు

తల్లాడ: శ్రావణమాసం పురస్కరించుకుని మండలంలోని నారాయణపురంలో ముత్యాలమ్మ ఆలయంలో శుక్రవారం ఆలయ అర్చకులు అమ్మవారికి వైభవంగా లక్ష పుష్పార్చన జరిగింది. భక్తుల సహకారంతో అమ్మవారికి లక్ష చామంతీ పూలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం సామూహికంగా ఆలయం వద్ద వరలక్ష్మీవ్రతం జరుపుకోగా.. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నారాయణపురం పరిసర గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రావణ శుక్రవారం ప్రత్యేక పూజలు..

వేంసూరు: శ్రావణ శుక్రవారం సందర్భంగా మండలంలోని లింగపాలెంలో మువ్వా విజయబాబు పీఆర్‌ఓ మాచినేని రాజా దంపతులు.. వారి నివాసంలో వరలక్ష్మీవ్రత పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయబావు పాల్గొని దంపతులను ఆశీర్వదించారు.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీవ్రతాలు..



సత్తుపల్లిలో వరలక్ష్మీవ్రతం ఆచరిస్తున్న మహిళలు

సత్తుపల్లిటౌన్: శ్రావణ మాసం రెండో శుక్రవారం సందర్భంగా మహిళలు వరలక్ష్మీ వ్రతాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇళ్లను, దుకాణాలు, ఆలయాలను శోభాయమానంగా అలంకరించారు. నోములు నోచుకొని ముత్తైదువులకు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఉపవాస దీక్షలు ఆచరించారు. స్థానిక జ్ఞాన సరస్వతి ఆలయంలో ప్రత్యేక శ్రావణ పూజలు నిర్వహించారు.

వాల్‌పోస్టర్లు ఆవిష్కరణ



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ, డీవైఎఫ్‌ఐ నాయకులు

మధిర: ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో ఈ నెల 17న ఎస్‌ఎఫ్‌ఐ, డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో జరిగే డ్రగ్స్ వ్యతిరేక జిల్లా సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం మధిరలో వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీవైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల ప్రభాకర్ మాట్లాడుతూ.. సమాజంలో పెరిగిపోతున్న డ్రగ్స్ మహమ్మారిని, మాదకద్రవ్యాలను అరికట్టాలని కోరుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, తదితర జిల్లా ఉన్నతాధికారులు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో గోపి, ఏడుకొండలు, రఘు, బాలకృష్ణ, బాబ్జి, నాగరాజు, స్వామి, తరుణ్ పాల్గొన్నారు.

చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయండి

సత్తుపల్లిరూరల్: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని కోరుతూ.. సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ఈ నెల 22న తలపెట్టిన చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలని ఆ పార్టీ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యుడు ఎ.శరత్ పిలుపు నిచ్చారు. స్థానిక గుడిపాడులో చలో హైదరాబాద్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి రాజు, రాఘవులు, వెంకటేష్, భద్రం, నరేష్, సురేష్, శ్రీను పాల్గొన్నారు.

సమగ్ర భూసర్వే ద్వారా హక్కు కల్పించాలి

కొణిజర్ల: సమగ్ర భూ సర్వే నిర్వహించి రైతుల భూమికి చట్ట బద్దమైన హక్కులు కల్పించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్, ఉపాధ్యక్షుడు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కొణిజర్లలో తండు సోమయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. సాదా బైనామా ద్వారా భూములు కొనుగోలు చేసిన రైతులు ఏళ్ల తరబడి రిజిస్ట్రేషన్లు కాక తహసీల్ చుట్టూ తిరుగుతున్నారన్నారు. తక్షణమే సాదా బైనామాలకు పట్టాలు ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు కొమ్మినేని వెంకయ్య, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, ఇమ్రాన్‌బీ, వీరేష్, గిరి, వెంకటేశ్వర్లు, రామారావు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలి

ముదిగొండ: అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని తెలంగాణ రైతుసంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కందుల బాస్కర్‌రావు, కోలేటి ఉపేందర్‌రావులు శుక్రవారం ఒక ప్రటనలో కోరారు. రైతులకు రుణమాఫీ జరగకపోతే తెలంగాణ రైతుసంఘం ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

శ్మశానవాటికలో ముళ్లకంప తొలగింపు

సాక్షి ఎఫెక్ట్..

ఎర్రుపాలెం: మండలకేంద్రంలోని హిందూ శ్మశానవాటిక అధ్వానంగా తయారైంది. ఈ సమస్యపై సాక్షి దినపత్రికలో ఈ నెల 13న ఇదీ శ్మశానవాటికేనా ! అనే శీర్షికన వార్త కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి స్పందించిన గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్మశానవాటికలోని(ఖనన వాటిక) దట్టమైన ముళ్ల కంప చెట్లను జేసీబీ ప్రొక్లయినరతో తొలగించి బాగు చేయించారు. అదే విదంగా తాగునీటి బోరుకు మరమ్మతులు చేయించారు. దీంతో శ్మశానవాటికలోని ప్రధాన సమస్యలకు పరిష్కారం లభించింది. దీంతో జీపీ కార్యదర్శి ఏలేశ్వరరావును, సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లే రీతిలో కథనాలను ప్రచురించిన సాక్షి దినపత్రికను స్థానికులు అభినందించారు.



ఎర్రుపాలెంలోని శ్మశానవాటికలో జేసీబీతో ముళ్లకంప చెట్లు తొలగిస్తున్న దృశ్యం

రైతులకు నిరాశే మిగిలింది..



మాట్లాడుతున్న బొంతు రాంబాబు

వైరా: ఈ నెల 15న వైరాలో నిర్వహించిన సీఎం సభలో రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలతో రైతులకు నిరాశే మిగిలిందని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు విమర్శించారు. శుక్రవారం వైరాలోని బోడేపూడి భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సభలో సీఎం సీతారామ ప్రాజెక్ట్ 2026 ఆగస్టు నాటికి పూర్తి చేస్తామన్న హామీని తప్ప మిగిలిన అంశాలపై ఎలాంటి స్పష్టత లేదన్నారు. రైతు రుణమాఫీ మూడు విడతల్లో 22.37 లక్షల మంది రైతులకు రూ.17,933 కోట్ల నిధులు విడుదల చేసి మిగిలిన నగదు విడుదలపై స్పష్టత ఇవ్వకుండా సీఎం, మంత్రులు రైతన్నలకు రుణ విముక్తి పేరుతో దాటేశారని విమర్శించారు. సీఎం సభలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ వైరా అభివృద్ధికి, రిజర్వాయర్ చుట్టూ ట్యాంక్ బండ్, ప్రభుత్వ డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలు తదితర వాటికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసిన సీఎం నుంచి సానుకూల స్పందన రాలేదని తెలిపారు. సమావేశంలో సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, చలపతిరావు, సాంబశివరావు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

తల్లాడ: తల్లాడ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల దృష్ట్యా ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని తల్లాడ విద్యుత్ ఏఈ రాజేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో సబ్‌స్టేసన్ పరిధిలోని అన్ని గ్రామాలకు, మరియు పరిశ్రమలకు విద్యుత్‌సరఫరా ఉండదన్నారు.

కుర్నవల్లిలో..

మండలంలోని కుర్నవల్లి ఫీడర్‌లో మరమ్మతుల దృష్ట్యా కుర్నవల్లి, మిట్టపల్లి సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 11:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు కుర్నవల్లి సెక్షన్ విద్యుత్ ఏఈ సుందర్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో కుర్నవల్లి, మిట్టపల్లి సబ్‌స్టేషన్ల పరిధిలోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలనీ కోరారు.

పలువురి కుటుంబాలకు ఎంపీ, ఎమ్మెల్యే పరామర్శ

కల్లూరు/తల్లాడ/పెనుబల్లి: కల్లూరుకు చెందిన క్రీసెంట్ డ్రగ్స్ కంపెనీ అధినేత, టీజీఎస్ చైర్మన్ ఎస్‌కే.జానీమియా తల్లి రాబియాబి అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు. ఈమేరకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి కమిటీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు తదితరులు ఆమె మృతదేహం వద్ద నివాళులర్పించి జానీమియా, ఆయన సోదరులను పరామర్శించారు. అలాగే, తల్లాడ మండలం బిల్లుపాడులో మాజీ సర్పంచ్ జక్కంపూడి కృష్ణమూర్తి – ప్రేమలత దంపతుల చిత్రపటం వద్ద కూడా వారు నివాళులర్పించి కృష్ణమూర్తి కుమారులు కిషోర్, రామును పరామర్శించి మాట్లాడారు. ఇక పెనుబల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మరణించినవారి కుటుంబాలను కూడా ఎంపీ, ఎమ్మెల్యే పరామర్శించారు. నాయకులు అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, కాటేపల్లి కిరణ్‌కుమార్, గోపిశెట్టి వెంకటేశ్వర్‌రావు, దగ్గుల రఘుపతిరెడ్డి, తుమ్మలపల్లి రమేష్, రాయల రాము, దీవెల కృష్ణయ్య, యాకూబ్ పాషా, సోమరాజు సీతారామారావు, కీసర శ్రీనివాసరెడ్డి, చీకటి రామారావు, పిల్లి నవజీవన్, గూడూరు మాధవరెడ్డి, సూరపురెడ్డి బాపిరెడ్డి, రాజబోయిన కోటేశ్వరావు, దొంతు మాధవరావు, పంది వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. కాగా, పెనుబల్లి మండలం సూరయ్యబంజర్ తండాలో ఎంపీ పర్యటిస్తుండగా మంగ్యా, నవ్యశ్రీ దంపతులు తమ కుమార్తె అన్వితసాయి అన్నప్రాసన చేస్తున్నామని చెప్పడంతో చిన్నారిని ఆశీర్వదించారు. తొలుత కల్లూరులోని మార్కెట్ చైర్మన్ భాగం నీరజాదేవి గృహంలో జరిగిన పూజల్లోనూ ఎమ్మెల్యే రాగమయి పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్

బోర్ ఇలా.. నీరు వచ్చేదెలా..?



సత్తుపల్లి మండలంలోని సదాశివునిపేటలో బోరింగ్ మొత్తం భూమిలోకి కూరుకుపోయింది. గ్రామంలోని ప్రాథమిక పాఠశాల పక్కనే ఉన్న ఓ చేతిపంపు మొత్తం భూమిలోకి కూరుకుపోయి.. నీళ్లు రాని పరిస్థితి ఏర్పడింది. ఈ విషయమై స్థానికులు అధికారులకు తెలియజేసినా పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బోరింగ్‌కు రిపేర్ చేసి నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు.

– సత్తుపల్లిరూరల్

ప్రశ్నించాల్సిన అధికారి : చిన్న నాగేశ్వరరావు, ఎంపీడీఓ, సత్తుపల్లి
సెల్ నంబర్ : 9440906922